15-04-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - ఈ సంగమయుగము ఉత్తమోత్తములుగా అయ్యే యుగము, ఇందులోనే మీరు పతితుల నుండి పావనులుగా అయి పావన ప్రపంచాన్ని తయారుచేయాలి"

**ప్రశ్న:-** అంతిమ బాధాకరమైన దృశ్యాలను చూసేందుకు దృఢత్వము ఏ ఆధారముపై వస్తుంది?

**జవాబు:-** శరీర భానాన్ని తొలగిస్తూ వెళ్ళండి. అంతిమ దృశ్యం చాలా కఠినమైనది. తండ్రి పిల్లలను దృఢంగా చేసేందుకు అశరీరులుగా అవ్వమని సూచననిస్తారు. ఏ విధముగా తండ్రి ఈ శరీరము నుండి వేరుగా ఉంటూ మీకు నేర్పిస్తారో, అలాగే పిల్లలైన మీరు కూడా స్వయాన్ని శరీరము నుండి వేరుగా భావించండి, అశరీరులుగా అయ్యే అభ్యాసము చేయండి. ఇప్పుడు ఇక ఇంటికి వెళ్ళాలని బుద్ధిలో ఉండాలి.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. మీతో మీరు మాట్లాడుకోండి – ఓహో! బాబా మాకు సేవ చేయడానికి వచ్చారు. వారు మమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టే చదివిస్తున్నారు! అనంతమైన బాబా అనంతమైన సుఖాన్ని ఇస్తారు, వారిని మేము ఇప్పుడు కలుసుకున్నాము. ఈ విధంగా ప్రేమగా బాబా అని అనండి మరియు సంతోషములో ప్రేమపూరితమైన అశ్రువులు రావాలి. రొమాలు నిక్కబొడుచుకోవాలి.
2. ఇప్పుడు తిరిగి ఇంటికి వెళ్ళాలి, అందుకే అందరి నుండి మమకారాన్ని తొలగించి జీవిస్తూనే మరణించాలి. ఈ దేహాన్ని కూడా మర్చిపోవాలి. దీని నుండి వేరయ్యే అభ్యాసము చేయాలి.

## వరదానము:- జరిగిపోయిన విషయాలను మరియు వృత్తులను సమాప్తము చేసి సంపూర్ణ సఫలతను ప్రాప్తి చేసుకునే స్వచ్ఛ ఆత్మా భవ

సేవలో స్వచ్ఛ బుద్ధి, స్వచ్ఛ వృత్తి మరియు స్వచ్ఛ కర్మలు సఫలతకు సహజ ఆధారము. ఏ సేవా కార్యమైనా మొదలుపెట్టినప్పుడు ముందుగా చెక్ చేసుకోండి – బుద్ధిలో ఏ ఆత్మ యొక్క గత విషయాల స్మృతి అయితే లేదు కదా. ఆ వృత్తి, దృష్టితోనే వారిని చూడటము, వారితో మాట్లాడటము చేస్తే... దీని ద్వారా సంపూర్ణ సఫలత లభించదు, అందుకే జరిగిపోయిన విషయాలను మరియు వృత్తులను సమాప్తము చేసి స్వచ్ఛ ఆత్మగా అవ్వండి, అప్పుడే సంపూర్ణ సఫలత ప్రాప్తిస్తుంది.

## స్లోగన్:- ఎవరైతే స్వ పరివర్తన చేసుకుంటారో, విజయమాల వారి మెడలోనే పడుతుంది.

# "మధురమైన పిల్లలూ - మీరు సతోప్రధానముగా అవ్వాలి కావున తండ్రిని ప్రేమగా స్మృతి చేయండి, పారసనాథుడైన శివబాబా మిమ్మల్ని పారసపురికి యజమానులుగా చేయడానికి వచ్చారు"

**ప్రశ్న:-** పిల్లలైన మీరు ఏ ఒక్క విషయము యొక్క ధారణ ద్వారానే మహిమా యోగ్యులుగా అవుతారు?

**జవాబు:-** చాలా చాలా నిర్మానచిత్తులుగా అవ్వండి. ఏ విషయము యొక్క అహంకారము ఉండకూడదు. చాలా మధురంగా అవ్వాలి. అహంకారం వచ్చిందంటే శత్రువులు అవుతారు. పవిత్రత ఆధారంపైనే ఉన్నతంగా లేక నీచంగా అవుతారు. పవిత్రముగా ఉన్నప్పుడు గౌరవము ఉంటుంది, అపవిత్రముగా ఉన్నట్లయితే అందరికీ తల వంచి నమస్కరిస్తారు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. సేవా యుక్తులను నేర్చుకొని చాలా చాలా తెలివైనవారిగా మరియు చమత్కారులుగా అవ్వాలి. ధారణ చేసి మళ్ళీ ఇతరుల చేత చేయించాలి. చదువు ద్వారా తమ భాగ్యాన్ని తామే తయారుచేసుకోవాలి.
2. ఏ విషయములోనూ కొద్దిగా కూడా అహంకారాన్ని చూపించకూడదు, చాలా-చాలా మధురంగా మరియు నిర్మానచిత్తులుగా అవ్వాలి. మాయా రూపీ మొసలి నుండి మిమ్మల్ని మీరు సంభాళించుకోవాలి.

## వరదానము:- గతించిపోయినదానిని శ్రేష్ఠ విధితో గతం గతః చేసి స్మృతిచిహ్న స్వరూపాన్ని తయారుచేసే పాస్ విత్ ఆనర్ భవ

"పాస్ట్ ఈజ్ పాస్ట్", గడిచింది ఎలాగూ గతించిపోతుంది. సమయము మరియు దృశ్యాలు, అన్నీ గతించిపోతాయి, కానీ పాస్ విత్ ఆనర్లుగా అయ్యి ప్రతి సంకల్పాన్ని మరియు సమయాన్ని దాటండి అనగా గతాన్ని ఎటువంటి శ్రేష్ఠ విధితో గతించేలా చెయ్యండంటే, ఆ గతించినదానిని స్మృతిలోకి తెచ్చుకోవటంతోనే వాహ్-వాహ్ అన్న మాటలు హృదయము నుండి వెలువడాలి. ఇతర ఆత్మలు మీ గతించిన కథ నుండి పాఠాన్ని నేర్చుకోవాలి. మీ గతము స్మృతిచిహ్న స్వరూపముగా అవ్వాలి, అప్పుడు కీర్తన చేస్తారు అనగా కీర్తిని గానం చేస్తూ ఉంటారు.

## స్లోగన్:- స్వ కళ్యాణము యొక్క శ్రేష్ఠ ప్లాన్‌ను తయారుచేయండి, అప్పుడు విశ్వ సేవలో సకాష్ లభిస్తుంది.

17-04-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - ఈ అద్భుతమైన చదువును అనంతమైన తండ్రి చదివిస్తారు, తండ్రిపై మరియు వారి చదువుపై ఎటువంటి సంశయము కలగకూడదు, మొట్టమొదట మమ్మల్ని చదివించేవారు ఎవరు అన్న విషయంపై నిశ్చయముండాలి"

**ప్రశ్న:-** పిల్లలైన మీకు నిరంతరమూ స్మృతియాత్రలో ఉండాలి అన్న శ్రీమతము ఎందుకు లభించింది?

**జవాబు:-** ఎందుకంటే మిమ్మల్ని కింద పడేసిన మాయా శత్రువు ఇంకా ఇప్పుడు కూడా మీ వెనుక ఉంది. ఇప్పుడు మాయ మిమ్మల్ని వెంటాడడం వదలదు, అందుకే నిర్లక్ష్యం చేయకండి. మీరు సంగమయుగంలోనే ఉన్నా కానీ అర్ధకల్పము మాయకు చెందినవారిగా ఉన్నారు, అందుకే అది అంత త్వరగా మిమ్మల్ని వదలదు. స్మృతిని మర్చిపోతే మాయ వికర్మలను చేయిస్తుంది, అందుకే జాగ్రత్తగా ఉండాలి. అసురీ మతంపై నడవకూడదు.

### ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సదా ఈ నషా మరియు నిశ్చయము ఉండాలి – మమ్మల్ని చదివించేవారు దైహికమైన టీచర్ కాదు, స్వయంగా జ్ఞానసాగరుడు, నిరాకారుడు అయిన తండ్రే టీచర్ గా అయి మమ్మల్ని చదివిస్తున్నారు. ఈ చదువు ద్వారానే మనం సతోప్రధానంగా అవ్వాలి.
2. ఆత్మ రూపీ దీపంలో రోజూ జ్ఞానమనే నేతిని వేయాలి. జ్ఞానమనే నెయ్యితో సదా ఎలా ప్రజ్వలితమై ఉండాలంటే, మాయ తుఫానులేవీ కదిలించలేకపోవాలి. పూర్తిగా దీపపు పురుగులుగా అయి దీపముపై బలిహారమవ్వాలి.

### వరదానము:- సదా ఒక్క తండ్రి స్నేహములో ఇమిడిపోయే సహయోగీ నుండి సహజయోగీ ఆత్మా భవ

ఏ పిల్లలకైతే తండ్రిపై అతి స్నేహము ఉంటుందో, ఆ స్నేహీ ఆత్మ సదా తండ్రి యొక్క శ్రేష్ఠ కార్యములో సహయోగిగా అవుతారు మరియు ఎవరు ఎంత సహయోగిగా ఉంటారో అంతగా సహజయోగిగా అవుతారు. తండ్రి స్నేహములో ఇమిడి ఉండే సహయోగీ ఆత్మ ఎప్పుడూ మాయకు సహయోగిగా అవ్వలేరు. వారి ప్రతి సంకల్పములో బాబా మరియు సేవయే ఉంటాయి, అందుకే నిద్రపోయినా కూడా వారికి అందులో చాలా విశ్రాంతి లభిస్తుంది, శాంతి మరియు శక్తి లభిస్తాయి. నిద్ర నిద్రలాగా అనిపించదు, సంపాదన చేసుకుని సంతోషముగా చారబడినట్లుగా అనిపిస్తుంది, అంతగా పరివర్తన అవుతుంది.

### స్లోగన్:- ప్రేమాశ్రువులు హృదయమనే డిబ్బిలో ముత్యాలుగా అవుతాయి.

18-04-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - తండ్రి దాత, పిల్లలైన మీరు తండ్రిని ఏమీ అడగాల్సిన అవసరం లేదు, యాచించడం కన్నా మరణించడమే మేలు అన్న నానుడి ఉంది"

**ప్రశ్న:-** ఏ స్మృతి సదా ఉన్నట్లయితే ఏ విషయము యొక్క చింత లేక చింతన ఉండదు?

**జవాబు:-** మంచి లేక చెడు ఏదైతే గతించిపోయిందో, అదంతా డ్రామాలో ఉంది. మొత్తం చక్రమంతా పూర్తి అయి మళ్ళీ రిపీట్ అవుతుంది. ఎవరు ఏ విధమైన పురుషార్థాన్ని చేస్తారో, దాని అనుసారంగా పదవిని పొందుతారు. ఈ విషయము స్మృతిలో ఉన్నట్లయితే ఏ విషయం గురించి చింత లేక చింతన ఉండదు. తండ్రి డైరెక్షన్ ఏమిటంటే - పిల్లలూ, గడిచిపోయినదాని గురించి చింతించకండి. తప్పుడు విషయాలేవీ వినకండి, వినిపించకండి. ఏ విషయమైతే గడిచిపోయిందో దాని గురించి ఆలోచించకండి మరియు దానిని రిపీట్ చేయకండి.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. మనం దుఃఖహర్త, సుఖకర్త తండ్రికి పిల్లలము, అందుకే ఎవ్వరికీ దుఃఖాన్ని ఇవ్వకూడదు. లక్ష్యాన్ని-ఉద్దేశ్యాన్ని ముందు ఉంచుకొని దైవీ గుణాలను ధారణ చేయాలి. తమ సమానంగా తయారుచేసే సేవను చేయాలి.
2. డ్రామాలోని ప్రతి పాత్రను తెలుసుకుంటూ గతించిన ఏ విషయాన్నీ కూడా చింతన చేయకూడదు. మనసా, వాచా, కర్మణా ఎటువంటి చెడు కర్మలు జరుగకూడదు - దీని పట్ల ధ్యాసను ఉంచి డబల్ అహింసకులుగా అవ్వాలి.

**వరదానము:- ఒక్క తండ్రిని కంపానియన్ (సహచరుని)గా చేసుకొనే మరియు వారి కంపెనీ (సాంగత్యం)లో ఉండే సంపూర్ణ పవిత్రాత్మ భవ**

ఎవరి సంకల్పము మరియు స్వప్నములో కూడా బ్రహ్మచర్య ధారణ ఉంటుందో, ఎవరైతే ప్రతి అడుగులో బ్రహ్మాబాబా ఆచరణపై నడిచేవారిగా ఉంటారో, వారే సంపూర్ణ పవిత్ర ఆత్మలు. పవిత్రత అంటే అర్థము - సదా తండ్రిని సహచరునిగా చేసుకోవటము మరియు తండ్రి సాంగత్యములోనే ఉండటము. సంగఠన యొక్క సాంగత్యము, పరివారం యొక్క స్నేహంతో కూడిన మర్యాద వేరే విషయము, కానీ బాబా కారణంగానే ఈ సంగఠన యొక్క స్నేహంతో కూడిన సాంగత్యం ఉంది, తండ్రి లేనట్లయితే పరివారము ఎక్కడి నుండి వస్తుంది. తండ్రి బీజము, బీజాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు.

**స్లోగన్:- ఎవరి ప్రభావానికి ప్రభావితులయ్యేవారిగా కాకుండా, జ్ఞాన ప్రభావాన్ని వేసేవారిగా అవ్వండి.**

19-04-24 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - తండ్రి మొత్తం ప్రపంచమంతటి యొక్క హాహాకారాలను తొలగించి జయజయకారాలను మ్రోగించేందుకు వచ్చారు, పాత ప్రపంచంలో హాహాకారాలు ఉన్నాయి, క్రొత్త ప్రపంచంలో జయజయకారాలు ఉంటాయి"

**ప్రశ్న:-** ఏ ఈశ్వరీయ నియమము కారణంగా పేదవారే తండ్రి యొక్క పూర్తి వారసత్వాన్ని తీసుకుంటారు, షావుకారులు తీసుకోలేకపోతారు?

**జవాబు:-** ఈశ్వరీయ నియమము ఏమిటంటే - పూర్తి బికారులుగా అవ్వండి, ఏదైతే ఉందో దానినంతటినీ మర్చిపోండి. కావున పేదపిల్లలు సహజంగా మర్చిపోతారు కానీ షావుకారులు ఎవరైతే తాము స్వర్గంలో ఉన్నామని భావిస్తారో, వారు బుద్ధి ద్వారా ఏదీ మర్చిపోరు అందుకే ఎవరికైతే ధనము, సంపద, మిత్ర-సంబంధీకులు గుర్తుంటారో, వారు సత్యమైన యోగులుగా అవ్వలేరు. వారికి స్వర్గంలో ఉన్నత పదవి లభించదు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. తండ్రికి పూర్తి సహాయకులుగా అయ్యేందుకు తెలివైనవారిగా అవ్వాలి. లోపల గొడవలేవీ జరగకూడదు.
2. స్థాపన మరియు వినాశన కర్తవ్యాలను చూస్తూ పూర్తి నిశ్చయబుద్ధి కలవారిగా అయి తండ్రిని ఫాలో చేయాలి. పాత ప్రపంచము యొక్క ఎందుకూ కొరగాని వాటి నుండి మీ బుద్ధిని తొలగించి పూర్తి బికారులుగా అవ్వాలి. మిత్ర-సంబంధీకులు, ధన-సంపదలు మొదలైనవాటిని అన్నింటినీ మర్చిపోవాలి.

## వరదానము:- సంగఠనలో ఉంటూ, అందరికీ స్నేహీలుగా అవుతూ ఒక్క తండ్రినే బుద్ధి యొక్క ఆధారంగా చేసుకునే కర్మయోగీ భవ

కొంతమంది పిల్లలు సంగఠనలో స్నేహీలుగా అయ్యేందుకు బదులుగా అతీతంగా అయిపోతారు. చిక్కుకుపోతామేమోనని భయపడతారు, దీని కన్నా దూరంగా ఉండటమే మంచిది అనుకుంటారు. కానీ అలా కాదు, 21 జన్మలు పరివారములో ఉండాలి, ఒకవేళ భయపడి పక్కకు తప్పుకున్నట్లయితే ఇవి కూడా కర్మసన్యాసుల సంస్కారాలు అయినట్లు. కర్మయోగులుగా అవ్వాలి కానీ కర్మ సన్యాసులుగా కాదు. సంగఠనలో ఉండండి, అందరికీ స్నేహీలుగా అవ్వండి కానీ బుద్ధి యొక్క ఆధారము ఒక్క తండ్రే అవ్వాలి, ఇతరులెవ్వరూ అవ్వకూడదు. బుద్ధిని ఏ ఆత్మ యొక్క తోడు కానీ, గుణము కానీ లేక విశేషత కానీ ఆకర్షించకూడదు, అప్పుడే కర్మయోగీ పవిత్ర ఆత్మ అని అంటారు.

## స్లోగన్:- బాప్‌దాదాకు కుడి భుజంగా అవ్వండి, ఎడమ భుజంగా అవ్వకండి.

## "మధురమైన పిల్లలూ - మీరు యోగబలము ద్వారా ఈ ఉప్పునీటి కాలువను దాటి ఇంటికి వెళ్ళాలి, అందుకే ఎక్కడికైతే వెళ్ళాలో దానిని స్మృతి చేయండి, మేము ఇప్పుడు ఫకీరుల నుండి షావుకారులుగా అవుతాము అన్న సంతోషములోనే ఉండండి"

**ప్రశ్న:-** దైవీగుణాల సబ్జెక్టుపై ఏ పిల్లలకైతే అటెన్షన్ ఉంటుందో, వారి గుర్తులు ఎలా ఉంటాయి?

**జవాబు:-** నేను ఎటువంటి కర్మలను చేస్తానో నన్ను చూసి ఇతరులు కూడా చేస్తారు అని వారి బుద్ధిలో ఉంటుంది. వారు ఎప్పుడూ ఎవ్వరినీ విసిగించరు. వారి నోటి నుండి ఎప్పుడూ తప్పుడు మాటలు వెలువడవు. మనసా, వాచా, కర్మణా ఎవ్వరికీ దుఃఖాన్ని ఇవ్వరు. బాబా సమానముగా సుఖమిచ్చే లక్ష్యముంటుంది, అప్పుడే దైవీగుణాల సబ్జెక్టుపై అటెన్షన్ ఉంది అని అనడం జరుగుతుంది.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. అనేకుల ఆశీర్వాదాలను తీసుకునేందుకు కళ్యాణకారులుగా అవ్వాలి. శరీర నిర్వహణార్థము కర్మలు చేస్తూ కూడా స్వయాన్ని బంధనాల నుండి ముక్తులుగా చేసుకొని ఉదయము-సాయంత్రము ఈశ్వరీయ సేవను తప్పకుండా చేయాలి.
2. ఇతర విషయాలలో మీ సమయాన్ని వృధా చేసుకోకుండా తండ్రిని స్మృతి చేసి శక్తిని తీసుకోవాలి. సత్యమైన సాంగత్యములోనే ఉండాలి. మనసా-వాచా-కర్మణా అందరికీ సుఖాన్ని ఇచ్చే పురుషార్థాన్ని చేయాలి.

## వరదానము:- పవిత్రతా వరదానాన్ని నిజ సంస్కారముగా తయారుచేసుకొని పవిత్ర జీవితాన్ని తయారుచేసుకునే శ్రమ నుండి ముక్త భవ

కొంతమంది పిల్లలకు పవిత్రత కష్టము అనిపిస్తుంది, తద్వారా ఏమని నిరూపణ అవుతుంది అంటే - వరదాత తండ్రి నుండి వారు జన్మ వరదానాన్ని తీసుకోలేదు. వరదానములో కష్టము అనిపించదు. బ్రాహ్మణ ఆత్మలు ప్రతి ఒక్కరికీ జన్మ యొక్క మొదటి వరదానము - "పవిత్ర భవ, యోగీ భవ". ఏ విధంగా జన్మతో వచ్చిన సంస్కారాలు చాలా దృఢంగా ఉంటాయో, అదే విధంగా పవిత్రత బ్రాహ్మణ జన్మ యొక్క ఆది సంస్కారము, నిజ సంస్కారము. ఈ స్మృతి ద్వారానే పవిత్ర జీవితాన్ని తయారుచేసుకోండి. శ్రమ నుండి ముక్తులుగా అవ్వండి.

## స్లోగన్:- ఎవరిలోనైతే సేవ యొక్క శుద్ధమైన భావన ఉంటుందో, వారే ట్రస్టీలు.

21-04-24 ప్రాతః మురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్ - 30-03-99 మధువనం

# "తీవ్ర పురుషార్థము అనే తపనను జ్వాలా రూపంగా చేసి అనంతమైన వైరాగ్యము యొక్క అలను వ్యాపింపజేయండి"

❖ ఈరోజు బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరి మస్తకముపై మూడు రేఖలను చూస్తున్నారు. మొదటి రేఖ – పరమాత్మ పాలన యొక్క భాగ్యపు రేఖ. రెండవ రేఖ – పరమాత్మ చదువు యొక్క భాగ్యపు రేఖ. మూడవ రేఖ – పరమాత్మ ప్రాప్తుల రేఖ.

❖ తీవ్ర పురుషార్థపు తపనను అగ్నిరూపంలోకి తీసుకురండి. జ్వాలాముఖులుగా అవ్వండి. సమయానుసారంగా మనసు యొక్క, సంబంధ–సంపర్కము యొక్క లెక్కచారాలు ఏవైతే మిగిలి ఉన్నాయో, వాటిని జ్వాలా స్వరూపముతో భస్మం చెయ్యండి.

❖ ఈ జ్వాలారూపము భ్రష్టాచారము, అత్యాచారము అనే అగ్నిని సమాప్తం చేస్తుంది మరియు సర్వాత్మలకు సహయోగాన్ని ఇస్తుంది. మరియు ఇంకొకవైపు ఆత్మలకు పరమాత్మ సందేశాన్ని, శీతల స్వరూపాన్ని అనుభూతి చేయిస్తుంది, అనంతమైన వైరాగ్య వృత్తిని ప్రజ్వలితము చేయిస్తుంది.

❖ జ్ఞాన గంగలూ, ఇప్పుడు ఆత్మలను మీ జ్ఞానము యొక్క శీతలత ద్వారా పాపాల అగ్ని నుండి ముక్తులుగా చెయ్యండి. ఇది వర్తమాన సమయంలోని బ్రాహ్మణుల కార్యము. మీ సమయపు ఖజానాను, శ్రేష్ఠ సంకల్పాల ఖజానాను ఇప్పుడు ఇతరుల కోసం వినియోగించండి. నిస్వార్థులుగా అయ్యి సంతోషాన్ని ఇవ్వండి, శాంతిని ఇవ్వండి, ఆనందాన్ని అనుభూతి చేయించండి, ప్రేమను అనుభూతి చేయించండి.

## వరదానము:- శుద్ధ మరియు సమర్థ సంకల్పాల శక్తితో వ్యర్థ వైబ్రేషన్లను సమాప్తం చేసే సత్యమైన సేవాధారీ భవ

సంకల్పాలే సృష్టిని తయారుచేస్తాయి అని అంటారు. ఎప్పుడైతే బలహీన మరియు వ్యర్థ సంకల్పాలను చేస్తారో, అప్పుడు వ్యర్థ వాయుమండలపు సృష్టి తయారవుతుంది. ఎవరైతే తమ శుద్ధ శక్తిశాలి సంకల్పాల ద్వారా పాత వైబ్రేషన్లను కూడా సమాప్తము చేస్తారో, వారే సత్యమైన సేవాధారులు. ఏ విధంగా సైన్యంవారు ఆయుధాలతో ఆయుధాలను సమాప్తం చేస్తారో, ఒక విమానముతో మరొక విమానాన్ని పడేస్తారో, అదే విధంగా మీ శుద్ధ, సమర్థ సంకల్పాల వైబ్రేషన్లు, వ్యర్థ వైబ్రేషన్లను సమాప్తం చేయాలి, ఇప్పుడు ఇటువంటి సేవను చెయ్యండి.

## స్లోగన్:- విఘ్నము రూపీ సూక్ష్మ బంగారు దారాల నుండి ముక్తులుగా అవ్వండి, ముక్తి సంవత్సరాన్ని జరుపుకోండి.